49

ఆర్.సి.నెం. /92/ఎ1.

విషయము నెం. 156

విషయము:- సిబ్బంది - నగరాభివృద్ధి సంస్థ - విశాఖపట్నం - ఒక ఎలక్ట్రికల్ డెప్యూటీ ఇంజనీరు ఉద్యోగము ఏర్పాటు - గురించి.

oooo

విశాఖ నగరాభివృద్ధి సంస్థ సాగర్ నగర్ గృహ సముదాయ పథకము, గురజాడ కళా క్షేత్రం, టి.టి.డి. కళ్యాణ మండపం మొదలగు పథకములను మరియు మధురవాడ, కూర్మన్నపాలెం, పెద గంట్యాడ, సింహపురి, మాధవధార, బాబామెట్ట లేఅవుట్లు లోని అభివృద్ధి కార్యక్రమముల నిర్మాణము చేసి యున్నది. నగరాభివృద్ధి సంస్థ సింహపురి మరియు కూర్మన్నపాలెంలలో కూడా గృహ నిర్మాణ పథకములు చేపట్టి మరియు మద్దిలపాలెం, ముసలవానిపాలెం మరియు మధురవాడ లోని సముదాయ గృహ నిర్మాణ పథకములు చేపట్టుటకు సంకల్పించినది. నగరాభివృద్ధి సంస్థ యొకనూ ఉద్యోగ భవన సముదాయము, గాంధీనగర్, నెహ్రూ నగర్ కాలనీ, ముసలవానిపాలెం కాలనీ, సీతమ్మధార కాలనీ, పిఠాపురం కాలనీ, పెందుర్తి గంట్యాడ కాలనీ, విజయనగరంలోని బాలాజీ కాంప్లెక్సులోని వ్యాపార సముదాయము నిర్మించి వాటిని నిర్వహించు చున్నది. మరియు నగరాభివృద్ధి సంస్థ వారి వుడా పార్కును కూడా తన నిర్వహణ యందే కొనసాగించు చున్నది.

పై తెలిపిన అన్ని పథకములకు నగరాభివృద్ధి సంస్థయే విద్యుత్ సౌకర్యములు ఏర్పాటు చేసి నిర్వహించు చున్నది. ఈ పథకములన్నియు ఎలక్ట్రికల్ డిప్లొమో కలిగిన ఒక సహాయ ఇంజనీరు (అసిస్టెంట్ ఇంజనీరు) ఆధ్వర్యంలో యన్.యం.ఆర్. ఉద్యోగుల సహాయముతో నిర్వహించబడు చున్నది.

పై పథకముల విశాలమైన విస్తీర్ణములో ఉన్న దృష్ట్యా మరియు వాని నిర్వాణ పై ప్రతి రోజు పర్యవేక్షణ అవసరమైన దృష్ట్యా నగరాభివృద్ధి సంస్థలోని విద్యుత్ శక్తి శాఖను శక్తివంతము చేయవలసిన అవసరము ఉన్నది.

అందుచేత ఎలక్ట్రికల్ అర్హతలు కలిగియున్న ఒక ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ ఉద్యోగమును (డి.ఇ.ఇ.) సదరు ఉద్యోగం నగరాభివృద్ధి సంస్థలో లేని దృష్ట్యా యికపై ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించబడినది. పై విషయముల దృష్ట్యా నగరాభివృద్ధి సంస్థలో ఒక ఎలక్ట్రికల్ డెప్యూటీ ఇంజనీర్ ఉద్యోగం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వమునకు సిఫారసు చేయుటకుగాను నగరాభివృద్ధి సంస్థ వారి ఆమోదమునకు సమర్పించడమైనది.

156. ఆమోదించి ప్రభుత్వము వారి అనుమతి కోరుటకు తీర్మానించడమైనది.